RNI NO: APTEL/2013/50066




ప్రపంచ వ్యాప్తంగా సుమారు రెండు లక్షల మంది ఈ-మెయిల్ చందాదారులు కలిగిన ఏకైక పత్రిక www.punnami.in

స్థాపితం : 2008

# పున్నమి

తెలుగు దిన పత్రిక




NELLORE I AMARAVATHI I TIRUPATI I KURNOOL I ANANTHAPURAM I TADEPALLIGUDEM I VISHAKAPATNAM I KADAPA I HYDERABAD I KARIMNAGAR I NIZAMABAD I NALGONDA I MAHBUBNAGAR I KHAMMAM I

నెల్లూరు సంపుటి : 13 సంచిక : 250 ఎడిటర్ : సర్వేపల్లి కోటేశ్వరరావు 14-5-2026 , గురువారం పేజీలు: : 8 వెల : రూ.1-00

## నా కాన్వాయ్‌లో వాహనాలు కుదించండి: సీఎం చంద్రబాబు ఆదేశం



అమరావతి: పెట్రోల్, డీజిల్ వాడకం తగ్గించాలంటూ ప్రధాని నరేంద్ర మోదీ సూచించిన పొదుపు చర్యల్లో భాగంగా సీఎం చంద్రబాబు (జష్ట్రుఅనతీఖుఎఖుఎబ) కీలక నిర్ణయం తీసుకున్నారు. తన కాన్వాయ్‌లోని వాహనాల కుదింపునకు ఆదేశాలిచ్చారు. జిల్లా పర్యటనల్లో కాన్వాయ్‌లోని వాహనాల సంఖ్యను 50 శాతం తగ్గించాలన్నారు. ఈ మేరకు డీజీపీ, ఇంటెలిజెన్స్ చీఫ్‌తో భేటీలో సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. 50 శాతం వాహనాల తగ్గింపు అన్ని స్థాయుల్లో అమలు చేయాలన్నారు. మంత్రులు, వీఐపీలు కూడా వీలైనంత తక్కువ వాహనాలు వాడేలా చూడాలని ఆదేశించారు.

## టూరిజం, టెంపుల్ కారిడార్లపై సీఎం ప్రత్యేక ప్రణాళిక

హైదరాబాద్, మే13 తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ బోధి పెవిలియన్‌లో మెగా గ్రోత్ కారిడార్‌పైన ఈరోజు (బుధవారం) సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షకు సీఎంఓ కార్యదర్శి మాణిక్ రాజ్, తెలంగాణ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్, డైరెక్టర్ డాక్టర్ టి.కె. శ్రీదేవి, డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ దేవేందర్ రెడ్డి, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఖమ్మం, వరంగల్, కరీంనగర్ కార్పొరేషన్‌లకు ఔటర్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేయాలని సూచించారు. అవసరమైన ఎస్టీపీలు డిజైన్ చేయాలని దిశానిర్దేశం చేశారు. రాబోయే ఎయిర్‌పోర్టులను దృష్టిలో ఉంచుకొని రోడ్ల పనులు చేపట్టాలని ఆదేశించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీల నిర్మాణంలో సాంకేతికతను వినియోగించుకోవాలని మార్గనిర్దేశం చేశారు. ఖర్చు తగ్గించుకోవడానికి ఈవీ వాహనాలను ప్రవేశపెట్టాలని సూచించారు. లీజ్‌కు తీసుకునే వాహనాలు కూడా ఈవీలే ఉండాలని స్పష్టం చేశారు.

సోలార్ ఎనర్జీ ప్లాంట్‌లు ఏర్పాటు చేయాలి..

ప్రతి చోట పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి అయ్యేలా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. అర్బన్ సెంట్రిక్ డెవలప్‌మెంట్ ప్లానింగ్ ఉండాలని దిశానిర్దేశం చేశారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్స్, వేస్ట్ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లు అర్బన్ ప్లానింగ్‌లో తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు. మున్సిపాలిటీల్లో సోలార్ ఎనర్జీ ప్లాంట్‌లు ఏర్పాటు చేయాలని నిర్దేశించారు. పట్టణాలు, నగరాల్లో రేడియేషన్ తగ్గించడానికి మల్టీ యుటిలిటీ టవర్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతిచోట స్మార్ట్‌పోల్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆయా నగరాలు, పట్టణాల జనాభా తగినట్లు స్థానికంగా డిజైన్ చేసుకోవాలని అన్నారు. ట్రాఫిక్ నియంత్రణపైన ఏఐ వినియోగంపైన సాంకేతిక నిపుణుల సలహాలు తీసుకోవాలని సూచించారు. సీవరేజ్ అండ్ వేస్ట్ వాటర్ మేనేజ్‌మెంట్ బోర్డు నుంచి శుద్ధి చేసిన నీటినే భవన నిర్మాణాల్లో వాడేలా నిబంధన పెట్టాలని ఆదేశించారు. వరంగల్ ఎయిర్‌పోర్ట్‌కు కావాల్సిన నీటి అవసరాలను కూడా దృష్టిలో పెట్టుకోవాలని నిర్దేశించారు. సింగరేణి పరిధిలో ఉన్న అన్ని మున్సిపాలిటీలను ఒక యూనిట్‌గా చేయాలని దిశానిర్దేశం చేశారు.



టెంపుల్ కారిడార్ ఏర్పాటు చేయాలి..

సింగరేణి సంస్థ సీఎస్ఆర్ నిధులను స్థానికంగానే ఖర్చు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. నల్గొండ, యాదగిరిగుట్ట మధ్య టెంపుల్ కారిడార్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆదిలాబాద్, నాగోబా, బాసర, కడెం ప్రాజెక్ట్‌లను కలుపుతూ టూరిజం కారిడార్ ఏర్పాటు చేయాలని సూచించారు. కృష్ణా పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని అలంపూర్ జోగులాంబ ఆలయాన్ని అభివృద్ధి చేయాలని అన్నారు. మహబూబ్‌నగర్, భూత్పూర్, జడ్చర్లను కలిపి కారిడార్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కొత్తగూడం, పాల్వంచ, సుజాతనగర్ కలిపి కారిడార్ ఏర్పాటు చేయాలని అన్నారు. రేడియల్ రోడ్ల పెద్ద మున్సిపాలిటీలకు సమీపంలో ఉండేలా డిజైన్ చేయాలని ఆదేశించారు. వచ్చే 25 ఏళ్లకు సరిపోయేలా డిజైన్ చేయాలని సూచించారు. వరంగల్, కరీంనగర్, ఖమ్మం కారిడార్ భవిష్యత్తు తెలంగాణకు చాలా కీలకమని వ్యాఖ్యానించారు. ఎయిర్‌పోర్ట్ రాకతో ఈ ప్రాంతం రూపురేఖలు మారనున్నాయని వివరించారు. ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ డిఫెన్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు కాబోతుందని చెప్పుకొచ్చారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, స్మార్ట్‌పోల్స్, రోడ్లు, ఎస్టీపీలు, పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి, ఈవీ వంటి అంశాలపైన ప్రతి చోట ఒకే విధమైన ప్రణాళికతో ముందుకు పోవాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

## అమరావతే కాదు.. విశాఖనూ విశ్వనగరం చేస్తున్నాం: సీఎం

అమరావతి: అభివృద్ధి విషయంలో ఒక్క అమరావతిపైనే శ్రద్ధ పెట్టట్లేదని.. విశాఖనూ విశ్వనగరంగా చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు (జష్ట్రుఅనతీఖుఎఖుఎబ) అన్నారు. రాజధాని ప్రాంతంలో కిమ్స్ ఆసుపత్రి, వైద్య విశ్వవిద్యాలయం నిర్మాణానికి బుధవారం సీఎం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు.

"రాయలసీమను రతనాల సీమగా మారుస్తున్నాం. ఆ ప్రాంతానికి అనేక పరిశ్రమలు వస్తున్నాయి. ఏరో స్పేస్ హబ్‌గా అనంతపురం మారబోతోంది. రాయలసీమ 'టెక్నాలజీ హబ్'గా తయారవుతోంది. తిరుపతిలో ఏరో స్పేస్ సిటీ, కర్నూలులో డ్రోన్ సిటీ ఏర్పాటు కాబోతున్నాయి. శ్రీసిటీ.. ఇండస్ట్రియల్ హబ్‌గా తయారైంది. భాస్కర్‌రావు ఒక విజన్ ఇచ్చారు. 2027 మే 13న కిమ్స్ ఆసుపత్రిని ప్రారంభిస్తాం. 2028 ఆగస్టు 15 కంటే ముందే విశాఖలో గూగుల్ తన కార్యకలాపాలు ప్రారంభిస్తుంది. 2028 డిసెంబరులోపు ఫేజ్-1 పూర్తి చేయాలని ఆర్సెల్లార్ మిత్తల్‌కు ఆదేశాలు ఇచ్చాం. ఎలాంటి అనుమతులు కావాలన్నా త్వరగా ఇస్తాం. లక్ష మందికి స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ ఇస్తాం. వైద్యులు కూడా ఏఐని నేర్చుకుంటున్నారు. లక్ష మందికి ఉద్యోగాలు ఇవ్వాలనేదే మా ప్రభుత్వ ఆలోచన. ప్రపంచంలో ప్రతి ముగ్గురు వైద్యుల్లో ఒకరు ఇక్కడి నుంచే ఉండాలి. డిసెంబరు నాటికి భారత్‌లో క్వాంటం కంప్యూటింగ్‌కు చిరునామాగా అమరావతి అవుతుంది.

భవిష్యత్తులో ప్రభుత్వంలోనూ వర్క్‌ఫ్రమ్ హోమ్

విదేశాలపై ఆధారపడకుండా గ్రీన్ ఎనర్జీని మన రాష్ట్రంలోనే ఉత్పత్తి చేసుకునేలా కార్యాచరణ రూపొందిస్తున్నాం. ప్రతి పొలంలో, ఇంటిపైనా సోలార్ రూఫ్‌టాప్ లాంటి విద్యుదుత్పత్తి కేంద్రాలు తీసుకొస్తాం. పశ్చిమాసియా యుద్ధం వల్ల పెట్రోల్, గ్యాస్, డీజిల్ కొరత వచ్చింది. భవిష్యత్తులో వర్క్‌ఫ్రమ్ హోం వస్తుంది.. ప్రభుత్వంలో కూడా తీసుకొస్తాం. 10 కార్లతో కాన్వాయ్‌గా రావడం ఫ్యాషనైంది.. సెక్యూరిటీ అర్థవంతంగా ఉండాలి. హాలిడే వస్తే విదేశాలకు వెళ్తున్నారు. మంచి పర్యాటక ప్రదేశాలు మన దేశంలోనే ఉన్నాయి. అరకు, పాపికొండలు, గండికోట వంటి ప్రదేశాలు మన రాష్ట్రంలో ఉన్నాయి. గోవాను మించిన టూరిజం కేంద్రంగా సూర్యలంక మారుతుంది." అని సీఎం అన్నారు. కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## రజనీకాంత్ స్పీచ్.. మంత్రి లోకేశ్ ఫిదా

అమరావతి: బెంగుళూరులో జరిగిన 'ఆర్ట్ ఆఫ్ లివింగ్' కార్యక్రమంలో ప్రముఖ సినీనటుడు రజనీకాంత్ (=ఖుఅఅఅస్ఖుత్ష్ట్ర) చేసిన ప్రసంగానికి మంత్రి నారా (చీఖుతీఖు నాశీనెవంష్ట్ర)లోకేశ్ ఫిదా అయ్యారు. యువతరం మీ నుంచి చాలా నేర్చుకోవాల్సి ఉందంటూ ఎక్స్‌లో పోస్టు చేశారు."ఇవాళ ఉదయం లేవగానే మీ స్పీచ్ విన్నాను. అందులోని ప్రతి అంశం నాకు బాగా నచ్చింది. ఉన్నతస్థానంలో ఉన్న మీరు హుందాగా, వినయంగా స్టార్‌డమ్‌ను స్వీకరించే విధానం చూస్తుంటే ఆశ్చర్యమేస్తోంది. యువతరం మీ నుంచి చాలా నేర్చుకోవాల్సి ఉంది" అని పోస్టు పెట్టారు.

రజనీకాంత్ ఏమన్నారంటే?

"హిమాలయాల తర్వాత ఈ ఆశ్రమం నాకు ఎంతో నచ్చింది. నిజానికి నేను ఇక్కడ రెండ్రోజులు ఉందామని ప్లాన్ చేశాను. కానీ 15 రోజులు ఉండిపోయాను. ఒక రోజు సాయంత్రం ఆశ్రమంలో భక్తులు వేల సంఖ్యలో ఉన్నారు. అప్పుడు గురుదేవ్ (శ్రీ శ్రీ రవిశంకర్) పిలుపు మేరకు నేను కూడా ఆయనతో కలిసి వేదికపైకి వెళ్లాను. నేను మీతో వస్తే మీకు డిస్టర్బ్ అవుతుంది కదా అని అడిగితే, ఆయన ఏం ఫర్లేదు అన్నారు. అక్కడున్న వేల మంది జనాన్ని, ముఖ్యంగా ఎంతో మంది తమిళ భక్తులను చూసి కొంచెం కంగారు పడ్డాను.




హైదరాబాద్: మే 13తెలంగాణలో బక్రీద్ పండుగను పురస్కరించుకుని శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా పోలీస్ యంత్రాంగం పకడ్బందీ చర్యలు చేపడుతోందని రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు. ఈరోజు (బుధవారం) ఆయన వివిధ శాఖల ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పోలీస్ కమిషనర్లు, జిల్లా ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్‌మెంట్ స్పెషల్ సీఎస్ జయేశ్ రంజన్, పశుసంవర్ధక శాఖ సెక్రటరీ కే. ఇలంబర్తి తదితరులతో కలిసి డీజీపీ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీపీ సీవీ ఆనంద్ మాట్లాడారు. ముఖ్యమంత్రి స్థాయిలో జరిగిన చర్చలు, అనంతరం ఉప ముఖ్యమంత్రి నిర్వహించిన సమీక్షా సమావేశ నిర్ణయాల మేరకు ఈ నెల 27వ తేదీన జరిగే బక్రీద్ పండుగ సందర్భంగా పశువుల అక్రమ రవాణాను పూర్తిగా నిరోధించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.

ఘర్షణలు తలెత్తకుండా వ్యవహరించాలి..

బక్రీద్ పండుగ ఇతర పండుగల కంటే అత్యంత సున్నితమైనదని, ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా రెండువర్గాల మధ్య ఘర్షణలు తలెత్తకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని డీజీపీ సీవీ ఆనంద్ సూచించారు. ఇటీవల పశువుల అక్రమ రవాణా ఘటనలు వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో, స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ అమలు కోసమే ఈ వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పశువుల రవాణా విషయంలో కౌ స్లాటర్ యాక్ట్-1977, ట్రాన్స్‌పోర్ట్ యాక్ట్-1978, ప్రివెన్షన్ ఆఫ్ క్రూయల్టీ-1960 చట్టాలను కచ్చితంగా అమలు చేయాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

పశువుల సంతలపై ప్రత్యేక నిఘా..

పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ సరిహద్దుల్లో 52 అంతరాష్ట్ర చెక్ పోస్టులతో పాటు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 203 చెక్ పోస్టులను ఏర్పాటు చేసినట్లు డీజీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు. అనుమానాస్పద ప్రాంతాల్లో తనిఖీలను ముమ్మరం చేయాలని, ముఖ్యంగా రానున్న 15 రోజుల్లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో జరిగే పశువుల సంతలపై ప్రత్యేక నిఘా ఉంచాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. చెక్ పోస్టుల వద్ద పశువుల రవాణాకు సంబంధించిన 'ఫీట్ టు ట్రాన్స్‌పోర్టేషన్', 'ఫిట్ టు స్లాటర్' వంటి ధ్రువీకరణ పత్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, పండుగ ముగిసే వరకు ఈ తనిఖీలు నిరంతరాయంగా కొనసాగాలని ఆదేశించారు.

అలా చేస్తే క్రిమినల్ కేసులు నమోదు..

శాంతిభద్రతల విషయంలో ఎవరూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదని డీజీపీ సీవీ ఆనంద్ హెచ్చరించారు. పశువుల రవాణాపై ఎవరికైనా అనుమానం ఉంటే పోలీసులకు సమాచారం అందించాలే తప్ప, నేరుగా రోడ్లపైకి వచ్చి ఘర్షణ వాతావరణం సృష్టించకూడదని ఖురేషీలు, గోరక్షక బృందాలకు సూచించారు. నిబంధనలు మీరి రాద్ధాంతం చేసే వారిపై అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు సస్పెక్ట్ షీట్లు కూడా ఓపెన్ చేస్తామని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో పోలీస్ కమిషనర్లు, ఎస్పీలు రెండువర్గాల వారితో విడివిడిగా సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలని మార్గనిర్దేశం చేశారు.

## శ్రీవాణి దర్శన టికెట్లు.. దళారులను నమ్మవద్దు: తితిదే

తిరుమల: శ్రీవాణి దర్శన టికెట్లపై అపోహలను భక్తులు నమ్మవద్దని తితిదే (ఖణ) కోరింది. ఇటీవల సోషల్ మీడియాలో శ్రీవాణి ట్రస్ట్ టికెట్ల బుకింగ్‌కు సంబంధించి వస్తున్న వార్తల నేపథ్యంలో తితిదే ఓ ప్రకటన విడుదల చేసింది.

"శ్రీవాణి ట్రస్ట్ టికెట్ల బుకింగ్ విధానాన్ని 2019 మే నెలలో తితిదే ప్రవేశపెట్టింది. అందులోని లోటుపాట్లు, భక్తుల నుంచి వచ్చిన సూచనలు, సలహాల మేరకు 2024 జూన్ నుంచి భక్తులకు పారదర్శకంగా సేవలందించేందుకు ఆ బుకింగ్ విధానాన్ని పటిష్ఠంగా రూపొందించాం. శ్రీవాణి టికెట్ బుకింగ్ సైట్‌ను హ్యాక్ చేయడం, వ్యవస్థలో చొరబడటం ఎట్టి పరిస్థితుల్లోనూ సాధ్యం కాదు. భక్తులు అపోహలకు గురి కావద్దు.




కొందరు దళారులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని దుర్వినియోగం చేస్తూ ఏఐ ఆధారిత ఆటో ఫిల్లింగ్, ఆటో కాపీయింగ్ వంటి పద్ధతుల ద్వారా వేగంగా వివరాలు నమోదు చేసి టికెట్లను బుక్ చేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఇలాంటి అనుమానాస్పద కార్యకలాపాలను తితిదే సాంకేతిక విభాగం ఎప్పటికప్పుడు గుర్తించి సంబంధిత ఐడీలు, అక్రమ బుకింగ్ విధానాలను వెంటనే నిరోధించి తదనుగుణంగా సాఫ్ట్‌వేర్‌ను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేస్తూ నిరంతర నిఘా ఉంచుతోంది. కొంతమంది దళారులు భక్తులను తప్పుదోవ పట్టించి నకిలీ టికెట్లు విక్రయిస్తున్నారు. అలాంటివారిపై తితిదే కఠిన చర్యలు తీసుకుంటుంది. భక్తులు కేవలం అధికారిక వెబ్‌సైట్ ద్వారానే టికెట్లు బుక్ చేసుకోవాలి. దళారుల మాటలు నమ్మి మోసపోవద్దు" అని తితిదే విజ్ఞప్తి చేసింది.

పున్నమి

# ఫేస్‌బుక్‌లో బ్యాన్ అయిన పురుగుమందుల ప్రకటనలు.. రైతుల ప్రాణాలతో చెలగాటమా?

పున్నమి ప్రతినిధి ఖమ్మం మే12/2026:రాష్ట్రంలో నిషేధిత మరియు అత్యంత ప్రమాదకరమైన రసాయన మందుల విక్రయాలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటున్న సమయంలో, సోషల్ మీడియా వేదికగా కొన్ని సంస్థలు వాటి ప్రచారాన్ని కొనసాగించడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ఇటీవల ఫేస్‌బుక్‌లో "అబతీబతీవ. తీవ్ఖఅశ్రీ ాస్త్రతీఱ-తీవ్ఖఅశ్రీ ఖజూజూ" పేరుతో వచ్చిన ఒక ప్రకటనలో "పారాక్వాట్ డైక్లోరైడ్" వంటి వివాదాస్పద రసాయన మందులు ప్రదర్శించబడడం చర్చనీయాంశమైంది. వ్యవసాయ నిపుణులు, రైతు సంఘాల నాయకులు చెబుతున్న వివరాల ప్రకారం పారాక్వాట్ వంటి రసాయనాలు ఆరోగ్యానికి తీవ్రమైన హానికరమైనవిగా పరిగణించబడుతున్నాయి. పలుదేశాల్లో ఈ మందుల వినియోగంపై నిషేధాలు లేదా కఠిన నియంత్రణలు అమల్లో ఉన్నాయి. అయినప్పటికీ సోషల్ మీడియా ప్రకటనల ద్వారా రైతులను ఆకర్షిస్తూ విక్రయ ప్రయత్నాలు జరగడం పట్ల ఆందోళన వ్యక్తమవుతోంది. ఫేస్‌బుక్ వంటి పెద్ద డిజిటల్ వేదికలు వ్యవసాయ మందుల ప్రకటనలను సమీక్షించకుండా అనుమతించడం ఎంతవరకు సమంజసం అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. రైతుల ప్రాణాలకు ముప్పు కలిగించే లేదా ప్రభుత్వ నియంత్రణలో ఉన్న మందులపై ప్రకటనలు వస్తే వాటిని వెంటనే తొలగించాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఇలాంటి ప్రకటనలపై వ్యవసాయ శాఖ, డ్రగ్ కంట్రోల్ అధికారులు, సైబర్ విభాగం దృష్టి సారించి పూర్తి స్థాయి విచారణ జరపాలని ప్రజలు కోరుతున్నారు. రైతులకు సురక్షిత వ్యవసాయం అందించాల్సిన సమయంలో ప్రమాదకర రసాయనాల డిజిటల్ దుష్ప్రచారం ఆపాలని విజ్ఞప్తి చేస్తున్నారు.




# ధాన్యం తరలింపును వేగవంతం చేయాలి



పున్నమి మే 13, 2026-నిర్మల్:కొనుగోలు కేంద్రాల్లో నిల్వలు లేకుండా చర్యలు జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మొక్కజొన్న, వరి ధాన్యం తరలింపు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎస్పీ జానకి షర్మిలతో కలిసి ఆయన ధాన్యం గోదాములకు తరలింపు ప్రక్రియపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ధాన్యం తరలింపు ప్రక్రియను వేగవంతశీ చేయాలనీ ఆదేశించారు. ఇప్పటికే టోల్ ప్లాజాలు, చెక్‌పోస్టుల వద్ద ఖాళీ లారీలను గుర్తించి ధాన్యం తరలింపునకు వినియోగిస్తున్నామని తెలిపారు. అవసరానికి అనుగుణంగా మరిన్ని లారీలు సమకూర్చుకోవాలని సూచించారు. లారీలు సమకూర్చే ప్రాంతాలు, అన్‌లోడింగ్ కేంద్రాల వద్ద రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ తదితర శాఖల సిబ్బందిని షిఫ్ట్‌ల వారీగా నియమించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ ధాన్యం సంచులు నిల్వ ఉండకూడదని స్పష్టం చేశారు. అవసరమైతే స్థానిక కూలీలను హమాలీలుగా నియమించుకోవాలని తెలిపారు. 25 నుంచి 30 కిలోమీటర్ల పరిధిలో అన్‌లోడింగ్ పాయింట్లు ఉన్న కేంద్రాల నుంచి ట్రాక్టర్ల ద్వారా ధాన్యం రవాణా చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ గోదాములతో పాటు ప్రైవేట్ గోదాములు, రైతు వేదికలు తదితర ప్రాంతాల్లో కూడా ధాన్యం నిల్వ చేసేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. రైతుల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, వరి, మొక్కజొన్న ధాన్యం తరలింపు ప్రక్రియ సాఫీగా పూర్తయ్యేందుకు పోలీస్ శాఖ నుంచి పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.


చెక్‌పోస్టులు, టోల్‌ప్లాజాలు, ఇతర తనిఖీ కేంద్రాల్లో తగిన పోలీసు సిబ్బందిని నియమిస్తామని చెప్పారు. రైతుల నుంచి ఎవరైనా అక్రమంగా డబ్బులు వసూలు చేస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఏఎస్పీ సాయికిరణ్, భైంసా సబ్‌కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, డీఎస్పీ శ్రీనివాస్, పౌర సరఫరాల అధికారులు, మేనేజర్లు రాజేందర్, సుధాకర్, డీఎం మార్క్‌ఫెడ్ మహేష్, డీఆర్‌డీఓ విజయలక్ష్మి, వ్యవసాయ అధికారి అంజిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం అన్‌లోడింగ్‌లో జాప్యం వద్దు

పున్నమి మే 13, 2026-నిర్మల్ఎరైతులకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా జిల్లాలో ధాన్యం కొనుగోలు, దిగుమతి ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. బుధవారం దిలావార్ పూర్ టోల్ ప్లాజా, లోకేశ్వరం మండలంలోని పలు రైస్ మిల్లులను ఆయన స్వయంగా సందర్శించి ధాన్యం అన్‌లోడింగ్ ప్రక్రియను పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మిల్లులకు చేరుకున్న లారీలను 24 గంటల్లోపు తప్పనిసరిగా అన్‌లోడింగ్ పూర్తి చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి కటింగ్‌లు, అక్రమ కోతలు అనుమతించబోమని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. హమాలీల కొరత ఉన్న ప్రాంతాల్లో వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, ధాన్యం దిగుమతిలో ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. అలాగే పీపీసీలు, రవాణా విభాగం, రైస్ మిల్లుల మధ్య సమన్వయం



కొనసాగించాలని ఆదేశించారు. రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని త్వరితగతిన అన్‌లోడింగ్ చేసి వారికి ఇబ్బందులు కలగకుండా చూడటం అధికారుల బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ తనిఖీ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, సివిల్ సప్లై అధికారులు రాజేందర్, సుధాకర్, తహసీల్దార్ సూర్యరావ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు ముందుకు రావాలి



పున్నమి మే 13, 2026 -- నిర్మల్:పాఠశాలలను సందర్శించి విద్యార్థులతో కలిసి భోజనం చేయండి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

ప్రభుత్వ విద్యా సంస్థల బలోపేతానికి గ్రామ, పట్టణ ప్రజాప్రతినిధులు చురుకైన పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన 'విద్యా వారోత్సవాల' అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని సర్పంచ్‌లు, కౌన్సిలర్‌లు, విద్యాశాఖ అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కేవలం అధికారుల బాధ్యత మాత్రమే కాకుండా ప్రజాప్రతినిధుల సమిష్టి బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి గ్రామం, వార్డులోని పాఠశాలలను తరచూ సందర్శిస్తూ మౌలిక సదుపాయాలు, బోధన ప్రమాణాలు, విద్యార్థుల హాజరు వంటి అంశాలను పర్యవేక్షించాలని సూచించారు. పాఠశాలల్లో అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రజాప్రతినిధులు విద్యార్థులతో కలిసి భోజనం చేయడం ద్వారా ఆహార నాణ్యతను స్వయంగా పరిశీలించే అవకాశం ఉంటుందని తెలిపారు. గ్రామాల్లో బడి మానేసిన పిల్లలను గుర్తించి తిరిగి పాఠశాలల్లో చేర్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. బాల్య వివాహాల వంటి సామాజిక రుగ్మతలు విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీస్తాయని, అలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఇటీవల వెలువడిన పదో తరగతి ఫలితాల్లో జిల్లా పురోగతి సాధించడం సంతోషకరమని పేర్కొంటూ, భవిష్యత్తులో నిర్మల్ జిల్లాను రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిపేందుకు అందరూ సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కలెక్టర్ జ్ఞాపికలు అందజేశారు. అనంతరం జిల్లా అధికారులు కలెక్టర్ భవేశ్ మిశ్రాను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, సీపీఓ జీవరత్నం, వివిధ మండలాల ఎంఈఓలు, సర్పంచ్‌లు, కౌన్సిలర్‌లు, విద్యాశాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలి



ముస్తాబాద్ మే 13 పున్నమి ప్రతినిధి ముస్తాబాద్ మండల రైతుల సమస్యలపై మాజీ రైతుబంధు అధ్యక్షుడు కల్వకుంట్ల గోపాల్ రావు వినతి రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని 22 గ్రామాల్లో రైతులు కోసిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్ద సిద్ధంగా ఉంచినప్పటికీ, లారీలు మరియు హమాలీల కొరత కారణంగా ధాన్యం రైస్ మిల్లులకు తరలింపులో తీవ్ర జాప్యం జరుగుతోందని మాజీ రైతుబంధు అధ్యక్షుడు కల్వకుంట్ల గోపాల్ రావు మండల రెవెన్యూ అధికారికి వినతిపత్రం అందజేశారు. వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు ఎన్నో రోజుల శ్రమతో పండించిన ధాన్యం నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ముస్తాబాద్ మండలంలోని ధాన్యం పూర్తిగా తరలించే వరకు ఇతర మండలాల నుంచి వచ్చే లారీలను నియంత్రించి, స్థానిక రైతుల ధాన్యాన్ని ప్రాధాన్యతగా కొనుగోలు చేసి మిల్లులకు తరలించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. రైతుల సమస్యను దృష్టిలో ఉంచుకొని వెంటనే ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఇంచార్జ్ :వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కలకొండ జంగయ్య డిమాండ్

పున్నమి న్యూస్ ప్రతినిధి 13మే 2026

వృధాగా పోతున్న తాగునీరు... అధికారులు స్పందించాలంటూ ప్రజల ఆవేదన

పగిలిన వాటర్ పైప్‌లైన్‌ను వెంటనే మరమ్మతు చేయాలి

తమ్ములోనిగూడ గ్రామం 8వ వార్డులో తోట్ల నరసింహ ఇంటి ముందు బోరు నుండి వాటర్ ట్యాంక్‌కు వెళ్లే ప్రధాన వాటర్ పైప్‌లైన్ పగిలిపోవడంతో గత పది రోజులుగా భారీగా నీరు వృధాగా పోతున్నది. గ్రామ ప్రజలు పలుమార్లు వార్డు సభ్యుడు, పంచాయతీ కార్యదర్శికి సమాచారం అందించినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి రోజు వేల లీటర్ల తాగునీరు రోడ్లపై పారిపోతుండగా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు మండిపడుతున్నారు. వేసవి కాలంలో ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్న సమయంలో ఈ విధంగా నీరు వృధా కావడం బాధాకరమని తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కలకొండ జంగయ్య మాట్లాడుతూ ---"ప్రజలకు అవసరమైన తాగునీటిని కాపాడాల్సిన




బాధ్యత అధికారులపై ఉంది. వెంటనే స్పందించి పగిలిన పైప్‌లైన్‌ను మరమ్మతు చేసి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలి" అని డిమాండ్ చేశారు.

గ్రామ ప్రజలు కూడా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి నీటి వృధాను అరికట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. పున్నమి న్యూస్ ప్రజల సమస్యలపై మీ గొంతు



మైలవరం శాఖ గ్రంథాలయం నందు సమ్మర్ క్యాంప్ లో భాగము ఆక్స్ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఉపాధ్యాయులు .రంజిత్ కుమార్ రెడ్డి గారు విద్యార్థినీ, విద్యార్థులకు పున్నమి ప్రతినిధి న్యూస్ ఎన్టీఆర్ జిల్లా మైలవరం వే మైలవరం అంకగణితం,జనరల్ నాలెడ్జ్ మరియు ప్లాస్టిక్ వాడుక వలన పర్యావరణానికి ఎంత హానికరం, పొగ వల్ల వాతావరణం కాలుష్యం గురించి క్షుణ్ణంగా విద్యార్థిని,విద్యార్థులకు వివరించడం జరిగినది. తదుపరి గ్రంథాలయంలో విద్యార్థిని విద్యార్థులకు చదరంగం ఏ విధంగా ఆడలో నేర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠకులు, విద్యార్థిని,విద్యార్థులు గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఇంచార్జ్ :

## చింతపట్లలో సిపిఎం మండల కమిటీ సమావేశం

## బ్రహ్మయ్య స్మారక స్తూపం ఆవిష్కరణను విజయవంతం చేయాలని పిలుపు

పున్నమి న్యూస్ ప్రతినిధి13 మే 2026

యాచారం మండలంలోని చింతపట్ల గ్రామంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ



సమావేశానికి పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పగడాల యాదన్న ముఖ్య అతిథిగా హాజరై పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ప్రజా సమస్యలపై పార్టీ నిరంతరం పోరాట పథంలో ముందుకు సాగుతుందని, గ్రామీణ ప్రాంతాల్లో రైతులు, కార్మికులు, కూలీల సమస్యల పరిష్కారమే పార్టీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈ నెల 15వ తేదీన నిర్వహించనున్న కామ్రేడ్ బ్రహ్మయ్య సంస్కరణ సభ మరియు స్మారక స్తూపం ఆవిష్కరణ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రతి గ్రామం నుంచి భారీగా కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సూచించారు. సమావేశంలో పార్టీ బలోపేతం, గ్రామ స్థాయి కమిటీల విస్తరణ, ప్రజా సమస్యలపై ఉద్యమాలు, రైతు-కార్మిక సంక్షేమ అంశాలపై విస్తృతంగా చర్చించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులు అభిప్రాయపడ్డారు. గ్రామాల్లో పెరుగుతున్న నిరుద్యోగం, ధరల పెరుగుదల, రైతుల సమస్యలపై పోరాటాలు మరింత ఉధృతం చేయాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో మండల నాయకులు, గ్రామ కమిటీ సభ్యులు, యువజన నాయకులు, మహిళా కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం కార్యక్రమ విజయవంతానికి గ్రామాల వారీగా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు.

# పేదల ఆరోగ్య సంజీవని సీఎం రిలీఫ్ ఫండ్.

- కూటమి ప్రభుత్వంలో ప్రజా ఆరోగ్యానికి పూర్తి భరోసా.
- మైలవరం నియోజకవర్గంలో యుద్ధప్రాతిపదికన ఎల్.ఓ.సీల జారీ. పున్నమి న్యూస్ ప్రతినిధి ఎన్టీఆర్ జిల్లా మే గొల్లపూడి
- ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు సూచనలతో ఎల్.ఓ.సీలను అందజేసిన తెదేపా నాయకులు.
- నేడు రూ.9,13,963ల విలువైన మూడు ఎల్.ఓ.సీలు మంజూరు.

ఎన్టీఆర్ జిల్లా, మైలవరం నియోజకవర్గం,








కూటమి ప్రభుత్వం పేదల ఆరోగ్యానికి పూర్తి భరోసా కల్పిస్తోంది. అనారోగ్యానికి గురైన పేదలకు వైద్య చికిత్సల నిమిత్తం లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్ఓసి)లను మైలవరం నియోజకవర్గంలో యుద్ధప్రాతిపదికన మంజూరు చేస్తున్నారు.

మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదుసూచనలతో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఎల్.ఓ.సిలను లబ్ధిదారులకు అందజేస్తున్నారు. మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా అనారోగ్యంతో బాధపడుతున్న ముగ్గురికి బుధవారం ఒక్కరోజే సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.9,13,963ల ఎల్.ఓ.సిల రూపంలో మంజూరయ్యాయి. విజయవాడలో రూరల్ మండలం కొత్తూరు తాడేపల్లికి చెందిన ఎ.దశరథకు రూ.7లక్షలు, రెడ్డిగూడెం మండలం కూనవరాజువర్వకు చెందిన ఎం.మామిళ్లయ్యకు రూ.1,68,950లు, జి.కొండూరు మండలం వెల్లటూరు చెందిన ఈ.సుశీలకు రూ.45,013లు ఎల్.ఓ.సిలు రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంజూరయ్యాయి. వీటిని ఆయా గ్రామాల్లో లబ్ధిదారులకు స్థానిక నాయకులు అందజేశారు. పేదల ఆరోగ్యానికి భద్రత, భరోసా కల్పిస్తున్న కూటమి ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబు గారికి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారికి, మంత్రి లోకేష్ మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# శ్రీ లక్ష్మి గణపతి ఆలయ నిర్మాణ భూమి పూజ మహోత్సవం ఘనంగా నిర్వహణ

## భక్తి భావంతో ప్రారంభమైన శ్రీ లక్ష్మీ గణపతి ఆలయ నిర్మాణం -- నూతన దంపతులకు దైవ ఆశీస్సులే లక్ష్యం

ఆత్మకూరు (హరికిరణ్, పున్నమి ప్రాతినిధి)ఆత్మకూరు నిత్యాన్నదాత, శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కంచి పరమేశ్వర రెడ్డి నూతనంగా నిర్మిస్తున్న ఖ్యా.= కంచి పరమేశ్వర రెడ్డి కళ్యాణ మండపం నందు బుధవారంనాడు శ్రీ లక్ష్మీ గణపతి ఆలయ నిర్మాణానికి ఘనంగా శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి భక్తి శ్రద్ధలతో, వేద మంత్రాల నడుమ శాస్త్రోక్తంగా భూమి పూజ నిర్వహించారు. పండితుల ఆశీర్వాదాలతో ఆలయ నిర్మాణ పనులకు పునాది వేయడం విశేషంగా నిలిచింది. ఈ కార్యక్రమానికి బంధువులు, స్నేహితులు, స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ నిర్మాణం ప్రారంభం కావడంతో ఆ ప్రాంతంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. పూజా కార్యక్రమాల సమయంలో గణపతి నామస్మరణతో భక్తులు భక్తి భావంలో మునిగిపోయారు. ఈ సందర్భంగా కంచి పరమేశ్వర రెడ్డి మాట్లాడుతూ, "ఆత్మకూరు పరిసర ప్రాంత ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, సుభిక్షంగా జీవించాలని కోరుకుంటూ ఈ



ఆలయ నిర్మాణాన్ని చేపడుతున్నాను. ముఖ్యంగా ఖ్యా.= కళ్యాణ మండపంలో వివాహం చేసుకునే నూతన దంపతులకు శ్రీ లక్ష్మీ గణపతి స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని సంకల్పించాను" అని తెలిపారు.అలాగే భవిష్యత్తులో ఈ ఆలయం భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా మారాలని ఆకాంక్షించారు. కార్యక్రమం అనంతరం విచ్చేసిన భక్తులందరికీ రుచికరమైన అల్పాహారం ఏర్పాటు చేసి ఆతిథ్యాన్ని అందించారు.

# సోషల్ మీడియాలో విజయ్ రికార్డ్

చెన్నై, మే 13

రాజకీయంగా ఎలా ఉన్నా సరే.. తమిళనాడు విజయ్ కి సోషల్ మీడియాలో మాత్రం విపరీతమైన ముఖ్యమంత్రి పాపులారిటీ ఉంటుంది.అతనికి బలమైన అభిమానులు ఉన్నారు.అతడు రాజకీయాలకు రాకముందే ఒక అభిమాన సంఘాన్ని ఏర్పాటు చేశాడు.దానిద్వారా సేవ కార్యక్రమాలు నిర్వహించారు.ఆ తర్వాత ఆ అభిమాన సంఘం పేరుతో విజయ్ తండ్రి రాజకీయ పార్టీ ఏర్పాటు చేస్తే ఒప్పుకోలేదు. చివరికి తన తండ్రి మీదనే విజయ్ పోలీస్ కేసు పెట్టాడు. ఆ తర్వాత కొద్ది రోజులపాటు విజయ్, ఆయన తండ్రి మాట్లాడుకోలేదు. ఆ సమయంలో విజయ్ తల్లి మధ్యవర్తి పాత్ర పోషించారుతమిళనాడు ముఖ్యమంత్రిగా స్వీకారం చేసిన తర్వాత విజయ్ గురించి స్థానిక మీడియా మాత్రమే కాదు నేషనల్ మీడియా కూడా విపరీతంగా ప్రయత్నిస్తోంది. ఇటీవల విజయ్ ప్రమాణ స్వీకారానికి సంబంధించిన లైవ్ ను దేశంలో ఉన్న అన్ని జాతీయ మీడియా సంస్థలు టెలికాస్ట్ చేశాయి. ఆ టెలికాస్ట్ సోషల్ మీడియాలో సరికొత్త ట్రెండ్ క్రియేట్ చేసింది. విపరీతమైన వ్యూస్ లభించడంతో విజయ్ నేషనల్ సెలబ్రిటీ అయిపోయాడు. రాజకీయాలలో ఎటువంటి దురుద్దేశపూర్వక వ్యాఖ్యలు చేయబడలేదు. ఇటీవల విజయ్ ప్రమాణ స్వీకారానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ. ఆ సమయంలో వారిద్దరు ఒకరిని ఒకరు బ్రదర్ అంటూ సంభోదించారు.విజయ్ తమిళనాడు ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆయనకు సంబంధించిన డైలీ అప్డేట్లు తెలుసుకోవడానికి అభిమానులు విపరీతమైన ఆసక్తిని చూపిస్తున్నారు. ఈ చెల్లింపు తమిళనాడు సీఎంఓ పేజీకి గతంలో 4.4 లక్షల మంది ఫాలోవర్లు మాత్రమే ఉండేవారు. సీఎంగా విజయ్ ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత 48 గంటల్లోనే ఆ పేజీ రికార్డు స్థాయిలో ఫాలోవర్లు పెరిగాయి. ఇప్పుడు ఆ సంఖ్య అంతకుమించి అనే స్థాయికి చేరుకుంది. దాదాపు పది లక్షల మంది కొత్త యూజర్లు యాడ్ అయ్యారు.ఎక్స్



పేజీకి మిలియన్ యూజర్లు యాడ్ అయ్యారు. దీనితో ఆ సంఖ్య రెండు మిలియన్లను దాటేసింది.విజయ్ కి ఉన్న అపారమైన అభిమాన గణానికి ఇది ఒక నిదర్శనం అని రాజకీయ విశ్లేషకులు చూస్తున్నారు.విజయ్ ప్రమాణ స్వీకార సమయంలో మాట్లాడిన మాటలు చాలా హుందాగా ఉన్నాయి.తమిళ సంస్కృతిని ప్రతిబింబించే విధంగా ఉన్నాయి.ప్రతి సందర్భంలోనూ తమిళనాడు ముఖ్యమంత్రి అనే అహాన్ని విజయ్ చూపించలేదు. ప్రభుత్వం ఎలా పనిచేస్తుంది.. ఎలా పని చేస్తుందనే విషయాలపై స్పష్టత ఇచ్చారు. విజయ్ తమిళనాడు రాజకీయాలలో సరికొత్త చరిత్ర సృష్టించేందుకు సిద్ధంగా ఉన్నానంటూ ప్రజలకు సంకేతాలు ఇచ్చారు

# చంద్రబాబు.. ది గ్రేట్...

విజయవాడ, మే 13, (న్యూస్ పల్స్)



ఏపీ సీఎం చంద్రబాబు వయసుకు మించి కష్టపడుతున్నారు. ఒకవైపు రాష్ట్ర పాలన చూస్తూనే మరోవైపు జాతీయ స్థాయిలో సైతం నిత్య పర్యటనలు చేస్తున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించే క్రమంలో వరుసగా భేటీలు జరుపుతున్నారు. నిత్య సమీక్షలు కొనసాగుతున్నాయి. ఢిల్లీలో సంప్రదింపులు జరుపుతున్నారు. ఎన్ డి ఏ సమావేశాలకు హాజరవుతున్నారు. బిజెపితో పాటు ఎన్డీఏ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. ప్రభుత్వాలు కొలువు తీరుతున్న సమయంలో ప్రమాణ స్వీకార కార్యక్రమాలకు హాజరవుతున్నారు. గత వారం రోజులుగా సీఎం చంద్రబాబు షెడ్యూల్ ను పరిశీలిస్తే.. క్షణం తీరిక లేకుండా గడుపుతున్న పరిస్థితి. ఈ వయసులో కూడా ఆయన కష్టపడుతున్న తీరు మాత్రం ఆకట్టుకుంటుంది.పశ్చిమ బెంగాల్లో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చింది. 15 సంవత్సరాల మమతా పాలనను తెరదించుతూ కాషాయ జండా ఎగురవేసింది. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగా సువేందూ అధికారి ప్రమాణం చేశారు. ప్రధాని నరేంద్ర మోడీతో పాటు ఎన్డీఏ రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. ఏపీ సీఎం చంద్రబాబు కు ప్రత్యేక ఆహ్వానం అందింది. దీంతో కార్యక్రమానికి హాజరైన చంద్రబాబుకు కేంద్ర పెద్దలు గౌరవభావంతో చూశారు. చాలా ప్రాధాన్యం ఇచ్చారు. బిజెపిలో కొనసాగుతున్న బాలీవుడ్ నటుడు మిథున్ చక్రవర్తి చంద్రబాబుకు పాదాభివందనం చేశారు.పశ్చిమ బెంగాల్ సీఎం ప్రమాణ స్వీకారం నుంచి హైదరాబాద్ చేరుకున్నారు చంద్రబాబు. అదే సమయంలో హైదరాబాద్ వచ్చిన ప్రధాని నరేంద్ర మోడీ నేరుగా చంద్రబాబు నివాసానికి చేరుకున్నారు. అక్కడ గంటపాటు గడిపారు మోడీ. అయితే ఆ పర్యటన ముగిసిన వెంటనే ఢిల్లీ బాట పట్టారు చంద్రబాబు. నిన్న రోజంతా కేంద్ర మంత్రులను కలిసి ఏపీలో కీలక ప్రాజెక్టుల కు సంబంధించిన అంశాలను చర్చించారు. సాయంత్రం ఉన్నత స్థాయి సదస్సులో సైతం పాల్గొన్నారు. ఢిల్లీలోనే రాత్రి బస చేశారు. మంగళవారం అస్సాం లో సీఎం ప్రమాణ స్వీకారానికి హాజరయ్యారు. ఇలా క్షణం తీరిక లేకుండా గడుపుతున్నారు సీఎం చంద్రబాబు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వ పాలనలో క్షణం తీరిక లేకుండా ఉంటూనే.. జాతీయస్థాయిలో సైతం అన్ని కార్యక్రమాలకు హాజరవుతున్నారు. నిజంగా చంద్రబాబు ఓపికకు హాట్సాఫ్ చెప్పాల్సిందే.

# బీజేపీతో కయ్యమేనా

విజయవాడ, మే 13,

పదేళ్లుగా కేంద్రంలోని బీజేపీతో ఒక రకమైన అప్రకటిత మిత్రత్వం కొనసాగించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు తన రాజకీయ వ్యూహాన్ని సమూలంగా మార్చుకుంటున్నట్లు కనిపిస్తోంది. పశ్చిమ ఆసియా ఉద్రిక్తతల కారణంగా ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు చేసిన సెవెన్ అప్పీల్స్ పిలుపుపై వైసీపీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది. ఇది కేవలం ఒక విధానపరమైన విమర్శ మాత్రమే కాదని, బీజేపీతో తెగతెంపులు చేసుకునే దిశగా పడుతున్న తొలి అడుగు అని విశ్లేషకులు భావిస్తున్నారు.తాడేపల్లిలోని పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన వైసీపీ అధికార ప్రతినిధి పేర్ని, ప్రధాని మోదీపై నేరుగా విమర్శలు గుప్పించారు. ప్రజలకు నీతులు చెప్పే ముందు మోదీ ఆ సూత్రాలను స్వయంగా ఆచరించి చూపాలి అంటూ ఎద్దేవా చేశారు. దేశం ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులకు ప్రజలే కారణమన్నట్లుగా ప్రధాని వ్యవహరించడం బాధ్యతారాహిత్యమని మండిపడ్డారు. ముఖ్యంగా బంగారం కొనుగోళ్లు ఆపాలని, విదేశీ పర్యటనలు వాయిదా వేసుకోవాలని చెప్పడం కాదని మోదీ ఆచరించాలన్నారు. తమిళనాడులో సినీ నటుడు విజయ్ నేతృత్వంలోని తమిళ వెట్రి కజగం సాధించిన విజయం, అక్కడ ఆయన అనుసరిస్తున్న రాజకీయ పంథా జగన్‌ను ఆకర్షించినట్లు కనిపిస్తోంది. విజయ్ నేరుగా రాహుల్ గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్‌తో జతకట్టి అక్కడ అధికారంలోకి రావడంతో, జగన్ కూడా అదే తరహా ప్రయోగానికి సిద్ధమవుతున్నారని సమాచారం. బీజేపీ , టీడీపీ,జనసేన ఒకే కూటమిలో ఉండటంతో జగన్ ఇక బీజేపీపై ఆశలు వదులుకున్నట్లు తెలుస్తోంది. చాలా కాలంగా కాంగ్రెస్ పార్టీకి దూరంగా ఉన్న జగన్, ఇప్పుడు మారుతున్న రాజకీయ సమీకరణాల దృష్ట్యా ఆ పార్టీ వైపు మొగ్గు చూపే అవకాశాలు మెండుగా ఉన్నాయి. బీజేపీ కూటమిని ఢీకొట్టాలంటే కాంగ్రెస్‌తో కలవడమే ఏకైక మార్గమని ఆయన భావిస్తున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. విజయ్ పార్టీని నెత్తికెక్కించుకున్న వైసీపీ సోషల్ మీడియా విభాగాలు కూడా, బీజేపీకి వ్యతిరేకంగా గళం వినిపించడం ద్వారా కాంగ్రెస్ వైపు వెళ్లేందుకు క్షేత్రస్థాయిలో సంకేతాలు పంపుతున్నాయి.రాష్ట్రంలో టీడీపీ-బీజేపీ-జనసేన కూటమి బలంగా ఉండటంతో, జగన్ ఇక తన పోరాటాన్ని నేరుగా కేంద్రంపైకి మళ్లించాలని నిర్ణయించుకున్నారు. గతంలో విభజన హామీలు, ప్రత్యేక హోదా విషయాల్లో కేంద్రంపై మెతక వైఖరి అవలంబించారనే విమర్శలను చెరిపివేసేందుకు మోదీని నేరుగా టార్గెట్ చేస్తున్నారన్న అభిప్రాయం వినిపిస్తోంది. ఇటీవల పార్లమెంట్ లో ప్రత్యేకహోదా అంశాన్ని వైసీపీ ఎంపీలు ప్రస్తావించారు. ప్రధాని మోదీ విఫలమవుతున్నారని వైసీపీ అధికారికంగా ప్రకటించడం అంటే, భవిష్యత్తులో బీజేపీతో దోస్తీకి శాశ్వతంగా ముగింపు పలికినట్లేనని భావించవచ్చు. విజయ్ స్ఫూర్తితో కాంగ్రెస్ వైపు అడుగులు వేయడం ద్వారా జగన్ తన రాజకీయ భవిష్యత్తును వెతుక్కుంటున్నారు. ఒకవేళ జగన్ నిజంగానే కాంగ్రెస్‌తో జట్టు కడితే, అది ఏపీలో మాత్రమే కాకుండా జాతీయ స్థాయిలో కూడా పెద్ద సంచలనంగా మారనుంది.

# బంగ్లాదేశ్ సరిహద్దుల్లో ఫెన్సింగ్ ఏర్పాటు

కోల్ కత్తా, మే 13,

బెంగాల్ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే బిజెపి ఏం చేస్తుందనే ప్రశ్నకు తొలి సమాధానం చెప్పేశాడు బెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి. తన రాజకీయ గురువు మమతా బెనర్జీకి ఇప్పటికే షాక్ ల మీద షాక్ లు ఇచ్చిన సువేందు అధికారి.. తాజాగా మరో మాస్టర్ స్ట్రోక్ ఇచ్చేసాడు.ఇప్పటికే ఎమ్మెల్యేగా ఓడిపోయి మమత దీనంగా ఇంట్లో కూర్చుని ఉన్నారు. భవిష్యత్తును తలుచుకుంటూ భయభయంగా గడుపుతున్నారు. ఇప్పటికే చాలామంది టీఎంసీ నేతలు బిజెపిలో చేరడానికి సిద్ధంగా ఉన్నారు. కాకపోతే అధిష్టానం నుంచి ఇంతవరకు గ్రీన్ సిగ్నల్ రాలేదు. 15 సంవత్సరాలపాటు అధికారంలో ఉన్న టీఎంసీ.. కార్యకర్తలను కాపాడుకోవడం ఇకపై కష్టమేమో. ఎందుకంటే అధికారాన్ని కోల్పోయిన మరుక్షణమే టీఎంసీ నేతలు కండువాను మార్చడానికి సిద్ధంగా ఉన్నారు. అయితే బిజెపి అంత ఈజీగా వారిని పార్టీలోకి తీసుకొని అవకాశం కనిపించడం లేదు.వెస్ట్ బెంగాల్లో తొలిసారి గవర్నమెంట్ ని ఏర్పాటు చేసిన బిజెపి.. తన మార్క్ ను చూపించేందుకు సిద్ధమవుతోంది. తొలి క్యాబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి సువేందు అధికారి అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇందులో ప్రధానమైనది బంగ్లాదేశ్ సరిహద్దుల్లో ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం.. దీనికి సంబంధించి భారత సెక్యూరిటీ ఫోర్స్ కు అవసరమైన భూమిని బదిలీ చేయడానికి బెంగాల్ ప్రభుత్వం ఓకే చెప్పింది.. సరిహద్దుల్లో భద్రత.. బంగ్లాదేశ్ ప్రాంతం నుంచి చొరబాట్లను అడ్డుకోవడానికి ఇది ఉపయోగపడుతుంది. భూమి బదిలీ ప్రక్రియను యుద్ధప్రాతిపదికన మొదలు పెడుతున్నారు. 45 రోజుల్లోనే ఇది పూర్తి చేస్తారు.భూమి బదిలీ జరిగిన వెంటనే భారత సెక్యూరిటీ ఫోర్స్ రంగంలోకి దిగుతుంది. వెంటనే ఫెన్సింగ్ నిర్మాణం ప్రారంభిస్తుంది. దీనివల్ల అక్రమ చొర బాట్లు ఆగిపోతాయని బెంగాల్ ప్రభుత్వం భావిస్తోంది. బెంగాల్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని బంగ్లాదేశ్ విమర్శించింది. భూ కేటాయింపును బంగ్లాదేశ్ తీవ్రంగా తప్పు పట్టింది. ముళ్ళ తీగలకు భయపడేది లేదని స్పష్టం చేసింది. భద్రత విషయంలో భారత్ మానవత దృక్పథంతో ఆలోచించాలని సూచించింది. అయితే భారత్ అంతర్గత రాజకీయాలలో తాము వేలు పెట్టబోమని.. కేంద్రంతో సంబంధాలే తమకు ముఖ్యమని బంగ్లాదేశ్ ప్రకటించింది.. మరోవైపు చొరబాట్లను మాత్రమే తాము అడ్డుకుంటామని ఇప్పటికే కేంద్రం పదేపదే స్పష్టం చేసింది.

========================

# హైదరాబాద్ బెటర్

## వైరల్ గా మారిన బెంగళూర్ టెకీ కామెంట్స్

హైదరాబాద్, మే 13, సాఫ్ట్‌వేర్ హబ్‌లుగా పేరుగాంచిన హైదరాబాద్, బెంగళూరు నగరాల మధ్య పోలిక ఈనాటిది కాదు. ఐటీ కంపెనీలు, జీవన ప్రమాణాలు, వాతావరణం.. ఇలా ప్రతి విషయంలోనూ ఈ రెండు నగరాల మధ్య పోటీ ఉంటుంది. అయితే తాజాగా ట్రాఫిక్ విషయంలో ఈ రెండు నగరాల మధ్య జరిగిన ఒక ఆసక్తికర చర్చ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. హైదరాబాద్ రోడ్ల మౌలిక సదుపాయాలను చూసి ఓ బెంగళూరు వ్యక్తి ఆశ్చర్యపోతూ పెట్టిన పోస్ట్ ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యింది. ఆర్చీ సేన్‌గుప్తా అనే వ్యక్తి ఎక్స్ వేదికగా తన అనుభవాన్ని పంచుకుంటూ.. "నేను ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉన్నాను. ఇక్కడ 12 కిలోమీటర్ల దూరాన్ని కేవలం 30 నిమిషాల్లో పూర్తి చేశానంటే నా బెంగళూరు మెదడుకు అర్థం కావడం లేదు. ఎందుకంటే బెంగళూరులో 30 నిమిషాలు అంటే కేవలం ఒక కిలోమీటరు ప్రయాణించినట్లే లెక్క. ఇక్కడి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నిజంగా అద్భుతం" అంటూ రాసుకొచ్చారు.ఈ పోస్ట్ పెట్టిన కొద్దిసేపటికే 43,000కు పైగా వ్యూస్, వందలాది కామెంట్లతో నెట్టింట జోరుగా చర్చ నడిచింది. "నేను ఆఫీసు నుండి బయలుదేరినప్పుడు 50 కిలోమీటర్ల దూరాన్ని కేవలం 45-55 నిమిషాల్లోనే చేరుకుంటాను" అని ఒక హైదరాబాద్ యూజర్ గర్వంగా చెబితే.. "నేను బెంగళూరు నుండి హైదరాబాద్ మారినప్పుడు నా ప్రయాణ సమయం అకస్మాత్తుగా నార్మల్ అయిపోయింది" అని మరొకరు తన అనుభవాన్ని పంచుకున్నారు.

# ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సాహో ఫౌండేషన్ ఘన సత్కారం

మర్రిపాడు: మే ( పున్నమి ప్రతినిది)పదవ తరగతి పరీక్షా ఫలితాలలో మర్రిపాడు మండలంలో 550 పైన మార్కులు సాధించిన 26 మంది విద్యార్థులను,వారి తల్లిదండ్రులను,ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులను సాహో ఫౌండేషన్ మర్రిపాడు వారి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించడం జరిగింది.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా విద్యాశాఖాధికారి బాలాజీ రావు మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సత్కరించి అభినందనలు తెలియజేయడం మంచి కార్యక్రమమనీ,ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన సాహో ఫౌండేషన్ వారికి,అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు,ఉపాధ్యాయులకు,ప్రధానోపాధ్యాయులకు,తల్లిదండ్రులకు,మండల విద్యాశాఖ అధికారులకు అభినందనలు తెలియజేశారు.సాహో ఫౌండేషన్ వ్యవస్థాపకులు,నిష్ బిట్ సాఫ్ట్ వేర్ కంపెనీ అధినేత పడచల నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థుల జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దే ఆయుధం చదువు మాత్రమేనని,విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు.ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ గంగాధర్ రావు యిచ్చిన స్ఫూర్తిదాయకమైన సందేశం విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకుంది.అనంతరం మర్రిపాడు మండల కేంద్రంలో విజయోత్సవ ర్యాలీని నిర్వహించి మానవహారం ఏర్పాటు చేశారు.జిల్లా విద్యాశాఖ అధికారి వారి ఆధ్వర్యంలో మర్రిపాడు ఎస్సీ కాలనీ నందు ఒకటవ తరగతి మరియు ఆరవ తరగతిలో చేరబోయే విద్యార్థుల తల్లిదండ్రులను



కలిసి ప్రభుత్వ పాఠశాలల గొప్పతనాన్ని వివరించి ప్రభుత్వ పాఠశాలలో చేరవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

కార్యక్రమంలో చివరగా విద్యాశాఖ అధికారులు,అతిధులు,ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు,విద్యార్థులు అందరూ కలిసి సాహో ఫౌండేషన్ ఏర్పాటు చేసిన విందు భోజనంలో పాల్గొనారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు డివిజనల్ విద్యాశాఖ అధికారి జానకిరామ్,మండల విద్యాశాఖాధికారులు తిరుపతయ్య,

ధనలక్ష్మి,మర్రిపాడు సబ్ ఇన్స్పెక్టర్ కానుల శ్రీనివాసులు,నందవరం మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ,ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సుధాకర్,పద్మలత,

వేణుగోపాల్ మస్తాన్,మారుతి కేశవరెడ్డి,శ్రీనివాసులు,

విజయ భాస్కర్,జి.శ్రీనివాసులు,విద్యార్థులు,ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు,ఆఫీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పేపర్ లీకేజి పట్ల సిపిఐ(యం) ఖండన



మర్రిపాడు: మే ( పున్నమి ప్రతినిది)నీట్ పరీక్షా పేపర్ లీకేజ్‌ను సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తోంది. పరీక్షల నిర్వహణ నుండి ఎన్.టి.ఎ.ను తప్పించాలని డిమాండ్ చేస్తున్నది.

లీకేజ్ దాదాపు 23 లక్షలమంది విద్యార్థులను తీవ్రమైన మానసిక ఒత్తిడిని గురిచేసింది. ఎన్‌టిఎ నిర్వహిస్తున్న అనేక పరీక్షల్లో పెద్ద ఎత్తున అవినీతి, నిర్వహణ లోపాలు, లీకేజీలు మొదటిది కాదు, ప్రారంభం నుండీ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ పరీక్షా వ్యవస్థ యొక్క సమగ్రతను దెబ్బతీస్తూనే ఉంది. కేంద్ర ప్రభుత్వ కేంద్రీకరణ ఆలోచనతో దేశవ్యాప్తంగా ఎగ్జామ్ మాఫియా దారితీసింది. ఇది భారీ ఎత్తున కోచింగ్ మార్కెట్‌ను ప్రోత్సహించి, మధ్యతరగతి, పేద విద్యార్థులను, తల్లిదండ్రులను దోపిడీకి, అభద్రతాభావానికి గురిచేస్తోంది. ఈ పేపర్ లీకేజీపై సమగ్ర విచారణ జరపి వాస్తవాలు దేశ ప్రజలకు చెప్పాలి. విద్యార్థులు ఎదుర్కొన్న ఆర్థిక భారానికి పరిహారం చెల్లించాలి. కేంద్ర ప్రభుత్వం కేంద్రీకరణ విధానాన్ని విడనాడాలి. ఎన్‌టిఏను రద్దు చేయాలని, గతంలో మాదిరిగా సంబంధిత ప్రభుత్వ సంస్థలకే ఆ బాధ్యత అప్పగించాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ కోరుతున్నది.

# సుబ్బానాయుడు స్మారక వైద్య శిబిరం

కావలి,మే( పున్నమి ప్రతినిధి) గురువారం స్వర్గీయ మాలేపాటి సుబ్బానాయుడు 61వ జయంతి సందర్భంగా దగదర్తి వెలుపోడు రోడ్డు సెంటర్ లో ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు దేశం యువ నేత మాలెపాటి లోకేష్ తెలిపారు.

ఉ.9.00 గంటల నుండి మ.1.00 గంట వరకు నెల్లూరు ఫియోనిక్స్ హాస్పిటల్ నేతృత్వంలో నిర్వహించే ఉచిత వైద్య శిబిరంలో డాక్టర్ పెంచలయ్య ఎముకలు, మోకాళ్ళ నొప్పుల వైద్య నిపుణులు, డాక్టర్ గోకుల్ కృష్ణన్ చిన్న పిల్లల వైద్యనిపుణులు, డాక్టర్ వైష్ణవి నరములు, మెదడు, వెన్నుపూస వైద్య నిపుణులు ఉచితంగా వైద్యం అందించనున్నట్లు లోకేష్ తెలిపారు.


తమ తండ్రి స్మారకం గా ఏర్పాటు చేసిన వైద్యశిబిరం ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా లోకేష్ కోరారు.




# జిల్లా టాపర్ లో ఆర్.యస్.ఆర్ స్కూల్ డిస్టింక్షన్ లో 28 కి 27 మంది .



కావలి, మే (పున్నమి ప్రతినిధి)2026 సి.బి.యస్.ఇ పదవతరగతి ఫలితాలలో కావలి ఆర్.యస్.ఆర్ విద్యార్థి బత్తిన రమ్య శ్రీ జిల్లా లో ఏకైక టాపర్ గా నిలిచి స్కూల్ సత్తా చాటారు. ఇటీవల విడుదలైన ఫలితాల లో జిల్లా లో తన ప్రతిభను చాటుకున్న, ఆర్.యస్.ఆర్ విద్యార్థులకు పలు ప్రశంసలు దక్కాయి.తాజాగా జిల్లా స్థాయిలో ఫలితాలపై సంబంధిత శాఖ నిర్వహించిన విశ్లేషణ లో జిల్లా టాపర్ గా శ్వేత నిలిచిందని నిర్ధారణ చేయడం తో హర్షం వ్యక్తమవుతోంది. దీనితో పాటు పాఠశాల విద్యార్థులు మూకుమ్మడిగా మరియొక క్రొత్త రికార్డు నెలకొల్పారు. నూరు శాతం ఫస్ట్ క్లాస్ లతో పాటు హాజరైన 28 మంది లో 27 మంది డిస్టింక్షన్ లో విజేతలు కావడం విశేషం. గత 13 సంవత్సరాలుగా విద్యతో పాటు అన్ని సృజనాత్మక రంగాలలో ప్రతిభను చాటుతూ ఆర్ యస్ ఆర్ విద్యారంగంలో తన మనుగడ సాగిస్తుండడం పట్ల ఆర్.యస్.ఆర్ ఛైర్మన్ ప్రతాప్ కుమార్ రెడ్డి ఆనందం వ్యక్తం చేస్తూ, సహకరిస్తున్న బోధనా సిబ్బంది కి ధన్యవాదాలు తెలిపారు .





పున్నమి న్యూస్ ప్రతినిధి ఎన్టీఆర్ జిల్లా మే రెడ్డిగూడెం

రెడ్డిగూడెం మండలం రాఘవాపురం గ్రామ వైస్సార్సీపీ నాయకులు అలవాల వెంకట కృష్ణారెడ్డి(లేటు),తిరుమలదేవి దంపతుల కుమారుడు “ అనిల్ కుమార్ రెడ్డి,లక్ష్మి ల వివాహ వేడుక లో పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశ్వీర్వదించిన వైస్సార్సీపీ సీనియర్ నాయకులు రెడ్డిగూడెం మండల జడ్పీటీసీ సభ్యులు పాలంకి విజయభాస్కర్ రెడ్డి మరియు వైస్సార్సీపీ ఎన్టీఆర్ జిల్లా జనరల్ సెక్రెటరీ ఉయ్యూరు భరత్ కుమార్ రెడ్డి వైస్సార్సీపీ ఎన్టీఆర్ జిల్లా రైతు విభాగం జనరల్ సెక్రెటరీగ బత్తుల వెంకటేశ్వర రెడ్డి(పెదబాబు వైస్సార్సీపీ ఎన్టీఆర్ జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి పాలంకి సురేష్ రెడ్డి , అలవాల నర్సారెడ్డి గారు..

# వైద్యానికి ఆర్థిక సాయం అందించిన లోకేష్


కావలి, మే (పున్నమి ప్రతినిధి)

నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా దగదర్తి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు వింజం సుబ్బయ్య నాయుడు కి ఎల్‌ఓసి ద్వారా ఆర్థిక సహాయంను దేశం యువ నేత మాలెపాటి లోకేష్ అందజేశారు. ఇటీవల అనారోగ్యంతో గుంటూరులోని కిమ్స్ చక్ర క్యాన్సర్ సెంటర్ నందు ఆయన చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న దగదర్తి మండల తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి రవీంద్ర నాయుడు, దగదర్తి మండల టిడిపి యువ నాయకులు మాలేపాటి లోకేష్ ల సూచనలతో ప్రతిపాదనలు పంపగా అత్యవసర శస్త్రచికిత్స ఖర్చుల నిమిత్తం రూ.5,09,000/-లను ఎల్ ఓ సి ద్వారా మంజూరు చేసి అందించడం జరిగింది. పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గమవింజం సుబ్బయ్య త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు వి.పి.ఆర్ కిమాలేపాటి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.లి



# మే 17న ఇబ్రహీంపట్నంలో ఏపిడబ్ల్యూజేఎఫ్, ఏపిబీజేఏ ఎన్టీఆర్ జిల్లా మహాసభలు ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీషా ఐఏఎస్






ఏపీ,విజయవాడ,మే 12:ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్), ఆంధ్రప్రదేశ్ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (ఏపీబీజేఏ) ఆధ్వర్యంలో పున్నమ ప్రతినిధి ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం ఇబ్రహీంపట్నంలో నిర్వహించనున్న ఎన్టీఆర్ జిల్లా మహాసభల ఆహ్వాన పత్రికను ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీ షా ఐఏఎస్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బుధవారం నాడు ఏపిడబ్ల్యూజేఎఫ్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు కలిమి శ్రీ, ప్రధాన కార్యదర్శి ఎం.బి. నాథన్, జిల్లా సెక్రటరీ రాఘవులు కలిసి కలెక్టర్ మరియు ఎంపీని కేశినేని చిన్ని లను మర్యాదపూర్వకంగా కలిసి మహాసభలకు ఆహ్వానించారు. జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, వృత్తి అభివృద్ధి లక్ష్యంగా ఈ మహాసభలను నిర్వహిస్తున్నట్లు నాయకులు తెలిపారు.కార్యక్రమంలో ఏపిడబ్ల్యూజేఎఫ్ మైలవరం నియోజకవర్గ అధ్యక్షుడు షేక్.సల్మాన్, కార్యదర్శి వి. సురేష్, సభ్యులు అవుటి బాబు, ఏపిబీజేఏ మైలవరం నియోజకవర్గ అధ్యక్షుడు వి. వెంకట్, కార్యదర్శి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు. మహాసభలను విజయవంతం చేయడానికి జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని నిర్వాహకులు కోరారు.

# చదువుకి అంగవైకల్యం అడ్డు కాదు. జిల్లా విద్యాశాఖ అధికారి పి నాగేశ్వరావు.





పి.గన్నవరం (పున్నమి ప్రతినిధి) డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి గన్నవరం. మండలంలో ఆర్ ఏనుగుపల్లి ఉన్నత పాఠశాలలో13-5-2026. బుధవారం ఉదయం 11. గంటలకు.పదో తరగతి చదివిన కఠారులంక గ్రామానికి చెందిన దివ్యాంగ బాలిక కొమ్మన మంజు శ్రీ వెంకట మహాలక్ష్మి, తల్లి విజయ దుర్గ తీవ్ర అనారోగ్య సమస్యతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో కూడా 10వ తరగతి పరీక్షలకు పట్టుదలతో సన్నద్ధమై 567 మార్కులు సాధించడంతో జిల్లా విద్యాశాఖ అధికారి పి.నాగేశ్వరావు. బుధవారం ఇంటికెళ్లి సత్కరించారు, చదువు విషయంలో అన్ని విధాలుగా సహకరిస్తామని హామీ ఇచ్చారు. తదుపరి బడి పిలుస్తుంది కార్యక్రమంలో ఆర్.ఏనుగుపల్లి క్లస్టర్ నందు పాల్గొన్నారు ఈకార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు కోనా హెలీనా.చింత వీరభద్రానందం, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు చిరంజీవి.ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు,సిఆర్ఎంటిలు, పిటిఐలు పాల్గొన్నారు

Printed By: Sarvepalli Koteswara Rao, 27/1/919, Putta Street, Balaji Nagar, Nellore - 524 002, A.P. Edited, Printed, Published by S.Koteswara Rao, 27/1/919, Putta Street, Balaji Nagar, Nellore - 524 002. A.P.
Published at 27/1/919, Putta Street, Balaji Nagar, Nellore - 524 002. A.P. Owned by S.Koteswara Rao, Printed at Vijaya Graphics, 27/1/919, Putta Street, Balaji Nagar, Nellore - 524 002. A.P.
Editor : Sarvepalli Koteswara Rao.Tele Fax : 0861-2317930, Cell : 9440275034, e-mail : punnami.news@gmail.com